

తెలంగాణ హెరాల్డ్

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 263 సోమవారం 26 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

12 ఏళ్లు పూర్తి చేసుకున్న 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం



సామాన్యుల అసాధారణ కృషిని దేశం ముందుంచే గొప్ప అవకాశమని వెల్లడి

శ్రోతలు చూపిన ఆత్మీయత, అనురాగం తనకు అమూల్యమైన ఆస్తి అని వ్యాఖ్య

ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలకు చేరే అవకాశం



అదే సమయంలో ఓ మంచి ఒప్పందం కూడా సాధ్యమేనని వ్యాఖ్య

ఇరాన్ పై ఆదివారం రోజే దాడి చేసే అవకాశం ఉందన్న ట్రంప్

'ఎపిక్ ఫ్యూరీ' పేరుతో గతంలో జరిగిన తరహా ఆపరేషన్ ఉంటుందని సంకేతం

ఇరాన్‌ను అణ్వాయుధం పొందకుండా నివారించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ



ఒహాయో ర్యాలీలో ట్రంప్ పై తీవ్రంగా విరుచుకుపడిన ఒబామా

ఇరాన్‌తో అనవసర యుద్ధాన్ని ట్రంప్ ప్రారంభించారని ఆరోపణ

సుంకాల వల్ల వినియోగదారులపైనే భారమన్న మాజీ అధ్యక్షుడు

నవంబర్ 3 మధ్యంతర ఎన్నికలే చివరి అవకాశమని వ్యాఖ్య



రాహుల్ విదేశీ పర్యటనలు దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే



రాహుల్ పై పీవీ మనవడు ఎన్వీ సుభాష్ విమర్శలు

విదేశీ పర్యటనల్లో రాహుల్ రాజ్యాంగ సంస్థలను కించపరుస్తున్నారన్న సుభాష్

ఎన్నికల్లో ఓటమి ఖాయమనే ఈవీఎంల పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శలు

పేదలకు మంచి చేసే విషయంలో వెనక్కి తగ్గం: మంత్రి పొంగులేటి



తేహేల్కా న్యూస్ : రాష్ట్రంలో కరవు పరిస్థితులను గుర్తించి.. రెండో పంట సాగు చేయొద్దని రైతులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎల్‌నినో కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ కొనడానికి కూడా దొరకడం లేదని అన్నారు. – మిగతా2లో

భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది



తేహేల్కాన్యూస్:భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పై విదేశాల్లోనూ ఆదరణ పెరుగు తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు.

– మిగతా2లో

తెలంగాణ కీలక పోర్టల్ టీజీ–ఐపాస్ పై సైబర్ దాడి



రాన్‌సమ్‌వేర్ దాడిగా నిర్ధారణ.. కేసు నమోదు చేసిన సైబర్ బ్యూరో

సోమవారానికి సేవలు పునరుద్ధరించేందుకు అధికారుల ప్రయత్నాలు

2

ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలకు చేరే అవకాశం

తాగునీటి కష్టాలు తలెత్తకుండా తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆదివారం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు. కుమ్మరి గూడెం వైపు ఒడ్డు నుంచి దుమ్ముగూడెం అవతల ఒడ్డుకు బోటులో చేరుకున్నారు. ఆనకట్టపైన ఒక మీటర్ ఎత్తున ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. సూపర్ ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారిందని వెల్లడించారు.

గోదావరి నీటిని నిల్వచేస్తున్నాం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి గండం లేకుండా గోదావరి నీటిని నిల్వచేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున నీరు నిలిచేలా ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ చేసేలా పనులు సాగుతున్నాయని అన్నారు. ఎగువ నుంచి వరద ఉధృతి ఉన్నా ఇసుక బస్తాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వ కోసం చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపామని అన్నారు. తక్షణమే ఆయా పనులు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలి..

ఎల్‌నినో ప్రభావంతో 0.5 డిగ్రీలు పెరిగితేనే ఎండలు భగ్గుమంటున్నాయని మంత్రి తుమ్మల చెప్పారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రత 3 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా వేసిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు చేరే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

పేదలకు మంచి చేసే విషయంలో వెనక్కి తగ్గం: మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో కరవు పరిస్థితులను గుర్తించి.. రెండో పంట సాగు చేయొద్దని రైతులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎల్‌నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ కొనడానికి కూడా దొరకడం లేదని అన్నారు. రాష్ట్రంలో నెలకున్న కరవు పరిస్థితులపై సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్ష పార్టీల నుంచి సూచనలు తీసుకుంటామని చెప్పారు. పేదలకు మంచి చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గదని పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.38 కోట్లతో చేపట్టిన రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేయని కార్యక్రమాలు ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తుంటే తమపై విషం కక్కుతున్నారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటు పడనీయలేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకున్నా.. పేదలకు అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. మొదటి పంట సాగు చేసిన రైతులకు అన్ని రకాలుగా సహకరించామని గుర్తు చేశారు. తెలంగాణలో కేంద్రంలో అధికారంలో ఉన్న వారి పార్టీ లేదని చిన్న చూపు చూడొద్దని రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలకు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణా రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే తీసుకురావాలని వారికి సూచించారు. ప్రభుత్వానికి సూచనలు చేయాలని రైతులను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

తెలంగాణ కీలక పోర్టల్ టీజీ-ఐపాస్ పై సైబర్ దాడి

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన కీలకమైన టీజీ-ఐపాస్ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను సులభతరం చేసే ఈ 'గవర్నమెంట్ టు బిజినెస్' (జీ2బీ) ప్లాట్‌ఫారమ్ సర్వర్‌ను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేయడంతో పోర్టల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఘటనపై 'తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో' (టీజీసీఎస్‌బీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. అక్టోబరు 22న రాత్రి 11:36 గంటలకు ఈ సైబర్ దాడి జరిగినట్లు అధికారులు గుర్తించారు. పోర్టల్ అప్లికేషన్ పనిచేయకపోవడంతో టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. క్లౌడ్4సీ అనే సంస్థ సహకారంతో సర్వర్‌ను రీస్టార్ట్ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. లోతుగా పరిశీలించగా.. ఎస్‌క్యూఎల్ సర్వర్ ఏజెంట్ సర్వీస్ ఆగిపోయినట్లు తేలింది. పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమవడంతో ఇది సాధారణ సాంకేతిక సమస్య కాదని, హ్యాకింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చారు. సర్వర్‌లో మెషిన్ ఐడెంటిఫయర్‌తో కూడిన ఒక రాన్‌సమ్‌నోట్ కనిపించింది. హ్యాకర్లు తమ ఈ-మెయిల్ అడ్రస్‌ను కూడా అందులో ఉంచారు. డేటాను తొలగించకుండా, డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసి నిలిపివేయడంతో దీనిని రాన్‌సమ్‌వేర్ దాడిగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సంగా సురేశ్ శనివారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన టీజీసీఎస్‌బీ అధికారులు, ఐటీ చట్టంలోని సెక్షన్ 43 (కంప్యూటర్ వ్యవస్థలకు నష్టం), సెక్షన్ 66 (సైబర్ నేరాలు) కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుతం టీజీ-ఐపాస్ సేవలు అందుబాటులో లేవు. హ్యాకర్లు డేటాను కాపీ చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. డేటాబేస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, సోమవారం నాటికి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

రాహుల్ విదేశీ పర్యటనలు దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. తన విదేశీ పర్యటనల ద్వారా భారతదేశంలోని రాజ్యాంగబద్ధ సంస్థలను బలహీనపరిచేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధి, మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు మనవడు ఎన్వీ సుభాష్ ఆరోపించారు. నేడు ఆయన మాట్లాడుతూ.. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. "రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా, ఆయన చుట్టూ ఉన్న ఎకోసిస్టమ్‌లో ఏదో మార్పు వస్తుంది. ప్రతిపక్ష నేతగా ఆయన నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు, కానీ దానికి బదులుగా రాజ్యాంగం, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఏదో ఒకరోజు వారు మీడియాపై కూడా వ్యాఖ్యలు చేస్తారు. ఆయన విదేశాలకు వెళ్లి ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు" అని సుభాష్ అన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేత దేశంలోనే ఉండి, పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో మమేకం కావాలని ఆయన సూచించారు. "విదేశాల నుంచి తిరిగి వచ్చాక, ఏమాత్రం సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ కొన్ని వర్గాల ప్రజలను రెచ్చగొడుతున్నారు. రాబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఆయన ఓటముల సెంచరీ కొట్టడం ఖాయం" అని ఎద్దేవా చేశారు. రాజకీయ మనుగడ కోసం రాహుల్ గాంధీ మతపరమైన, సామాజికపరమైన సున్నితమైన అంశాలను రెచ్చగొడుతున్నారని, ఇది ఆందోళన కలిగించే విషయమని సుభాష్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం ఖాయమని తెలిసే, ఓటమికి సాకులు సిద్ధం చేసుకుంటున్నారని ఆరోపించారు. "ఎన్నికల్లో ఓటమి తర్వాత ఈవీఎంల వలనో, ఇతర కారణాల వలనో ఓడిపోయామని చెప్పడానికి ఆయన ఇప్పటినుంచే పునాదులు వేస్తున్నారు" అని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన గొప్ప ప్రతిపక్ష నేతల మాదిరిగా రాహుల్ గాంధీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సుభాష్ డిమాండ్ చేశారు."రాహుల్ గాంధీ బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా మెలగాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఆయన పూర్వీకులు ఈ దేశాన్ని పాలించారు. కానీ వారెవరూ ఇలా ప్రవర్తించలేదు" అని సుభాష్ వ్యాఖ్యానించారు.

ఒహాయో ర్యాలీలో ట్రంప్‌పై తీవ్రంగా విరుచుకుపడిన ఒబామా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఒహాయోలోని క్లీవ్‌ల్యాండ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా ఇరాన్‌తో ఉద్రిక్తతలు, సుంకాల విధింపు, అధ్యక్ష పదవిని స్వప్రయోజనాలకు వాడుకోవడం వంటి అంశాలపై ఒబామా తీవ్ర ఆరోపణలు చేశారు. "ఎవరూ కోరని, ఎవరూ ఓటు వేయని అనవసరమైన యుద్ధానికి" ట్రంప్ తెరలేపారని ఒబామా విమర్శించారు. తన హయాంలో కుదుర్చుకున్న అణు ఒప్పందం కారణంగా ఒక్క క్షిపణిని కూడా ప్రయోగించాల్సిన అవసరం లేకుండానే ఇరాన్‌ను అణ్వాయుధాల తయారీ నుంచి నిరోధించగలిగామని ఆయన గుర్తుచేశారు. అయితే, గత ఏడు నెలలుగా సాగుతున్న ఘర్షణల వల్ల మిత్రదేశాలు, అమెరికా సైనిక స్థావరాలపై దాడులు జరిగాయని.. ఈ క్రమంలో అమెరికన్లు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా పలువురు గాయపడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌కు పట్టుచిక్కడం వల్లే చమురు, డీజిల్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. ట్రంప్‌కు "సుంకాలంటే అమితమైన ఇష్టం" అని, అయితే వాటి భారం అంతిమంగా వినియోగదారులపైనే పడుతుందని హెచ్చరించినా ఆయన పట్టించుకోలేదని ఒబామా ఎద్దేవా చేశారు. ట్రంప్ పాలనను ఒక "మోసపూరిత వ్యవస్థ" (గ్రిఫ్టర్ ప్రెసిడెన్సీ) గా అభివర్ణించిన ఆయన, అధ్యక్ష పదవిని ట్రంప్ స్వప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. మీమ్ కాయిన్లు, తన సంతానానికి చెందిన కంపెనీలకు పన్ను చెల్లింపుదారుల నిధులతో కాంట్రాక్టులు కట్టబెట్టడం, వెనిజులాకు చెందిన బిలియనీర్‌కు క్షమాభిక్ష ప్రసాదించడం వంటి అంశాలను ఈ సందర్భంగా ఒబామా ఉదహరించారు. నవంబర్ 3న జరగనున్న మధ్యంతర ఎన్నికలు ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాలకు అడ్డుకట్ట వేయడానికి లభించిన ఆఖరి అవకాశమని ఒబామా పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ఒహాయో గవర్నర్ అభ్యర్థి అమీ యాక్టన్, సెనేట్ అభ్యర్థి షెర్రాడ్ బ్రౌన్‌లకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. క్లీవ్‌ల్యాండ్ సభ అనంతరం ఆయన మిషిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరగనున్న ప్రచార కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

12 ఏళ్లు పూర్తి చేసుకున్న 'మన్ కీ బాత్'

రేడియో కార్యక్రమం

తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం తనకు ఒక 'తీర్థయాత్ర' లాంటిదని, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సామాన్యులు చేస్తున్న అసాధారణమైన కృషిని గౌరవించుకునే మార్గమని ఆయన అభివర్ణించారు. నేడు ప్రసారమైన 139వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఈ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచి, స్ఫూర్తినిచ్చిన శ్రోతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "పన్నెండేళ్ల క్రితం, విజయదశమి పర్వదినాన మనం 'మన్ కీ బాత్' ప్రారంభించాం. అప్పటి నుంచి మన ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా సహ ప్రయాణికులుగా, స్ఫూర్తిదాతలుగా ఉన్నారు. శతాబ్దాలుగా మన దేశంలో తీర్థయాత్రల సంప్రదాయం ఉంది. దేశ ప్రజల కృషిని దగ్గర నుంచి అర్థం చేసుకోవడానికి, వారి సేవలకు వందనం చేయడానికి 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు. సమాజం కోసం, దేశం కోసం జీవించే వ్యక్తులు స్వయంగా పుణ్యక్షేత్రాల వంటివారు " అని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని సామాన్య ప్రజల కృషినీ, ధైర్యాన్ని, అంకితభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక అద్భుతమైన అవకాశమని ప్రధాని వివరించారు. ఈ 12 ఏళ్లలో, సమాజం దృష్టికి రాని ఎందరో మహానుభావుల అసాధారణమైన పనులను ఈ కార్యక్రమం ద్వారా దేశం ముందుంచామని గుర్తుచేశారు. "ఈ కార్యక్రమం ద్వారా నేను ఒకరకంగా మన దేశ ప్రజల శక్తికి నివాళులు అర్పిస్తున్నాను. దేశంలోని ప్రతి కుటుంబంతోనూ అనుబంధం పెంచుకునే అవకాశం నాకు లభించింది" అని తెలిపారు. చాలా మంది ప్రజలు తనకు సందేశాలు పంపుతూ.. 'మన్ కీ బాత్' వింటున్నప్పుడు, తమ మధ్యలో ఒక కుటుంబ సభ్యుడిగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనిపిస్తుందని చెబుతుంటారని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రోతలైన మీ అందరి ఆత్మీయత, అనురాగం నాకు నిజంగా అమూల్యమైన ఆస్తి" అని ప్రధాని భావోద్వేగంగా అన్నారు. తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం 2014 అక్టోబర్ 3న విజయదశమి రోజున ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమైన విషయం తెలిసిందే.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కొండ మల్లయ్య గార్డెన్‌లో బీజేపీ సీనియర్ నేత దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు పాల్గొని, మాట్లాడారు. భారతదేశం అంటేనే గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరూ ఒక్కచోట చేరడం సంతోషకరమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా టైర్-2 నగరాల్లోనూ అలయ్ బలయ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలిసి ఉండటమే అలయ్ బలయ్ స్ఫూర్తి అని చెప్పారు. ఇస్లామిక్ దేశాలైన గల్ఫ్ దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. దేశాలు మారినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అభిమానం తగ్గడం లేదని ఎంపీ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి విస్తరిస్తుండటం మనకు గర్వకారణమని అన్నారు. కుల, మత భేదాలు పక్కనపెట్టి ప్రజల మధ్య ఆత్మీయతను పెంచే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

అదే సమయంలో ఓ మంచి ఒప్పందం కూడా సాధ్యమేనని వ్యాఖ్య

అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఆదివారం సైనిక దాడి చేసే అవకాశం ఉందని, అదే సమయంలో ఓ పెద్ద దౌత్య ఒప్పందం కుదిరేందుకూ ఆస్కారం ఉందని పేర్కొన్నారు. ఆయన మాటలతో రాబోయే పరిణామాలపై ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఫ్లోరిడాలో మధ్యంతర ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఇరాన్‌పై దాడి చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా అని విలేకరులు ప్రశ్నించగా.. ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. "సైనిక ప్రణాళికల గురించి నేను బయటకు చెప్పను. కానీ, బహుశా రేపే దాడి ఉండొచ్చు. నాకు ఆ అవకాశం ఉంది. అదే సమయంలో, ఓ మంచి,పెద్ద, అందమైన ఒప్పందం కుదిరేందుకూ ఆస్కారం ఉంది" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్ ఒక ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, అయితే ఆ ఒప్పందానికి వారు కట్టుబడి ఉంటారా అన్నదే అసలు సమస్య అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఒకరోజు ముందే ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై గతంలో అమెరికా నిర్వహించిన సైనిక ఆపరేషన్ల పేరును ప్రస్తావిస్తూ "మరో చిన్న 'ఎపిక్ ఫ్యూరీ' ఉండొచ్చు" అని సంకేతాలు ఇచ్చారు. వారాంతంలో దాడి జరిగే అవకాశం ఉందని ఒక అమెరికా రాయబారి కూడా సూచించడం ఈ వ్యాఖ్యలకు బలం చేకూర్చింది. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై ఉమ్మడిగా దాడులు చేయడంతో ఈ ఘర్షణ వాతావరణం మొదలైంది. అనంతరం జూన్‌లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒక తాత్కాలిక ఒప్పందం విఫలం కావడంతో అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయి. ఇరాన్ అణ్వాయుధాన్ని సొంతం చేసుకోకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని, గతంలో తీసుకున్న చర్యలు కూడా అందులో భాగమేనని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు.

సంపాదకీయం

మిషనరీల దృష్టిదోషం అందరికీ సోకింది!



హిందూత్వ', 'బ్రాహ్మణిజం', 'సంస్కృత సంప్రదాయం' అనే అంశాలు నేటి చర్చల్లో, వాదనల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. హిందూత్వవాదులతో పాటు వారిని వ్యతిరేకించే సెక్యులరిస్టులు, దళితవాదులు, కమ్యూనిస్టులు అందరూ ఒకే రకమైన ఏకశిలా సదృశ సంస్కృతిని ఊహిస్తూ మాట్లాడటం విశేషం. 'బ్రాహ్మణిజమే హిందూయిజం, హిందూయిజమే బ్రాహ్మణిజం' అని బ్రిటిష్ ప్రొటెస్టెంట్ క్రైస్తవ మిషనరీలు నిర్వచించాయి. 'సంస్కృతం అన్ని భారతీయ భాషలకూ తల్లి' అన్నారు. సంస్కృతాన్ని, బ్రాహ్మణులను ప్రభావశీలురుగా చిత్రిస్తూ, ఇతరులను నిష్క్రియాత్మక స్వభావం కలవారిగా చూడటం ఈ క్రైస్తవ దృష్టిలోని లోపం. ఇది భారతీయులను కూడా అవహించింది. ఆగ్నేయాసియా అంతటా బ్రాహ్మణులు, కర్మకాండలు, సంస్కృత భాష వర్ధిల్లాయి. అయితే అక్కడి బ్రాహ్మణులు కులాంతర వివాహాలు కూడా చేసుకునేవారు. దేశ కాల పరిస్థితులను బట్టి బ్రాహ్మణ వ్యవస్థ, సంస్కృత సంప్రదాయాలు సౌలభ్యాన్ని, సర్దుబాటు తత్వాన్ని ప్రదర్శించాయి. ప్రాంతీయ భాషల వికాసం తర్వాత సంస్కృత ప్రాధాన్యం పరోక్షంగా మారిందే తప్ప నశించలేదు. స్థానిక భాషలను సంస్కృతం, సంస్కృతాన్ని స్థానిక భాషలు పరస్పరం ప్రభావితం చేసుకున్నాయి. అందుకే, మీమాంస భాష్యకారుడు శబరుడు 'వేదాన్ని అధ్యయనం చేయడానికి మ్లేచ్ఛ భాషల పరిజ్ఞానం కూడా పనికొస్తుంది' అన్నాడు. అలంకార శాస్త్రవేత్త రాజశేఖరుడు సంస్కృతంపై ప్రాకృత భాషల ప్రభావాన్ని ఏనాడో చెప్పాడు. అలాగే సంస్కృతం స్థానిక భాషల్లోకి ఇంకిపోయి వాటిని సంపన్నం చేసింది. కాబట్టి, మాతృభాషల వికాసాన్ని 'సంస్కృత వ్యతిరేకత'గా భావించలేం. ప్రతిదాన్నీ దీఅఱుతీఎ నాజూజూశీంఱ్ఱఅశీఅంగా చూసే ఆధునిక దృక్పథం నుంచి బయటపడాలి. బ్రాహ్మణులు మాత్రమే ఆధ్యాత్మికతకు, సంస్కృతికి, జ్ఞానానికి, చదువుకు మారుపేరని... శూద్రులు, బ్రాహ్మణేతరులు భౌతిక శ్రమకు మాత్రమే వారసులని భావించడం పొరపాటు. సంస్కృతం కేవలం పురోహిత ఆధ్యాత్మిక భాష అని, మాతృభాషలు లౌకిక వ్యవహారాలకే పరిమితమైన భాషలని అనుకోవడం కూడా తప్పు. ఇటువంటి అభిప్రాయాలు ఏర్పడటానికి ప్రొటెస్టెంట్ క్రైస్తవ మిషనరీల ధోరణి కారణం. బిషప్ హెన్రీ వైట్ హెడ్ వంటి క్రైస్తవ మిషనరీలు బ్రాహ్మణులను వారి సంస్కృతి, ఆచార వ్యవహారాలను మాత్రమే చూస్తూ, శూద్రుల ఆచారాలను, సంస్కృతిని తక్కువ స్థాయివిగా నిలిపారు. ఈ క్రమంలోనే 'హిందూయిజం' అనే కృత్రిమ సిద్ధాంతాన్ని సృష్టించారు. చైనాలోని కన్ఫ్యూషియస్ సిద్ధాంతం, ఒకే భాష, ఒకే హాన్ జాతి ఆధిపత్యం కేంద్రీకృత రాజ్యానికి పునాదిగా నిలిస్తే, భారతదేశంలో అటువంటి ఏకీకృత జాతీయత లేకపోవడం హిందూత్వవాదులను ఆందోళనకు గురిచేస్తుంటుంది. బ్రాహ్మణుడు, సంస్కృతం హిందూయిజానికి కేంద్రం అని విలియం కేరీ వంటి మిషనరీలు క్రైస్తవ దృక్పథంతో ప్రచారం చేశాయి. బ్రిటిష్ పాలనా సౌలభ్యం కోసం ఐరోపాలోని 'కోడ్ ఆఫ్ లా' తరహాలో విలియం జోన్స్ వంటి వలస అనువాదకులు 'మనుస్మృతి ఆధారిత సంస్కృత సంప్రదా యమే ప్రధాన హిందూమతం' అనే మూస చట్రాన్ని తయారు చేశారు. తమిళనాడులో పనిచేసిన ఫ్రాన్సిస్ జేవియర్, బార్తలోమాయస్ జీగెన్‌బాల్గ్ (17--18 శతాబ్దం) వంటి మిషనరీల లేఖలు... స్థానిక ఆచారాలు ధర్మశాస్త్రాన్ని అనుసరించవని నిరూపిస్తున్నాయి. గ్రామ పంచాయతీల ద్వారానే న్యాయం జరిగేది. కొన్ని కులాల్లో మాతృస్వామ్యం ఆధారంగా ఆస్తి వారసత్వం ఉండేది. క్రైస్తవ మిషనరీలు తమ ఐరోపా నియో--ప్లాటోనిక్ చట్రంలో అద్వైతాన్ని ఒక రకమైన 'సర్వేశ్వరవాదం'గా అర్థం చేసుకున్నాయి. క్రైస్తవ ప్యూరిటానిజం ప్రభావంతో భాగవత లీలల కృష్ణుడి స్థానంలో, మహాభారతంలోని ధీరోదాత్తుడైన, పౌరుషం కలిగిన కృష్ణుడిని సంస్కర్తగా, చరిత్ర పురుషుడిగా బంకించంద్ర చటర్జీ వంటివారు ముందుకు తెచ్చారు. అద్వైతాన్ని పాంథీయిజంగా, వైష్ణవాన్ని 'మ్యాన్లీ గాడ్' భావనగా మార్చి, క్రైస్తవ ప్యూరిటానిజం ప్రభావంతో నిర్మించినదే-- నేటి హిందుత్వ.క్రైస్తవ వలసవాదులు వర్తమానంతో సంబంధంలేని-- సుదూర గతానికి సంబంధించిన--ఒక బ్రాహ్మణిజాన్ని హిందూయిజంగా నిర్వచించారు. ముఖ్యంగా దక్షిణాదిన ఎప్పుడూ ఏకశిలా సంస్కృతి లేదు. సంస్కృత-- వైదిక వ్యవస్థలపై, ఆచారాలపై విమర్శలు వ్యక్తమవుతూ వచ్చాయి. పల్లవ రాజు మహేంద్రవర్మ (7శ.) 'మత్తవిలాస ప్రహసనం' సంస్కృత నాటకంలోనే బ్రాహ్మణ వైదిక ఆచారాలను, కాపాలిక, బౌద్ధ సన్యాసుల వేషధారణలను, ఆడంబరాలను, నైతిక పతనాన్ని హాస్యస్ఫోరకంగా విమర్శించాడు. తమిళ ప్రాచ్య పండితుడు నీలకంఠ దీక్షిత (17 శ.) 'కలివిడంబనమ్' అనే సంస్కృత గ్రంథంలో ఆధ్యాత్మిక విశ్వాసాలు, పూజాది క్రమాలు, వైదిక కర్మకాండలు వ్యాపారాత్మకంగా ఎలా దిగజారిపోయాయో ఎండగట్టాడు. జగన్నాథ పండితరాయలు (17 శ.) సంస్కృతంలో 'అసఫ్ విలాసము', అలాగే ప్రేమ కవిత్వం రాయడం సంస్కృతంలోని లౌకిక, శృంగార స్వభావాన్ని నిరూపిస్తాయి. అదే కాలంలో, తెలుగులో భక్త రామదాసు, మరాఠీలో తుకారాం, సమర్థ రామదాసు వంటి భక్తకవులు ఆధ్యాత్మిక భావాలను వెల్లివిరియజేశారు.

కాళేశ్వరం వైఫల్యంపై తెలంగాణ ప్రజలకు కేసీఆర్,హరీష్ రావు,కే టీఆర్ క్షమాపణ చెప్పాలి

-ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి25-10-2026

హైదరాబాద్‌లోని జ్యూ కార్యాల యంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్,నకి రేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి భువనగిరినియో జకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నో టికొచ్చినట్లు మాట్లాడటంమాను కోవాలని,ముందు బీఆర్ఎస్ పా లనలో జరిగిన తప్పిదాలకు స మాధానం చెప్పాలని హితవు పలికారు. 30 వేల కోట్ల అంచనా లతో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్ల రూపాయల కు పైగా ఖర్చు చేసి నిర్మించినా, చివరకు అది కూలేశ్వరం అయిం దని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వచేయవద్ద ని చీణూూ స్పష్టంగా సూచించిం దని పేర్కొన్నారు. కన్నెపల్లి పంపు లను ఆన్ చేయాలని మాట్లాడు తున్న బీఆర్ఎస్ నాయకులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసు కోవాలని,పంపులు కనీసం పది గంటల పాటు కూడా నడిచే పరి స్థితి లేదని విమర్శించారు. కమీషన్ల కోసమే డిజైన్లు మార్చి, సెకండ్ ఫైల్స్ విధానంలో కాళేశ్వ రం ప్రాజెక్టును నిర్మించారని ఆరో పించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలోనే ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిం దో బీఆర్ఎస్ నాయకులు సమా ధానం చెప్పాలని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి ఉంటే తెలంగాణ సస్యశ్యా మలంగా మారేదని అన్నారు. కమీషన్లు రావనే ఉద్దేశంతోనే కేసీఆర్ పెం డింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయ లేదని విమర్శించారు. నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్రం లోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచే స్తు న్నారని పేర్కొన్నారు. నీటిపారు దలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నిజంగానే ఉత్తము డని వారి పనితీరును ప్రశంసిం చారు. ఎల్‌నినో ప్రభా వంతో ప్రపం చవ్యాప్తంగా కరువు పరిస్థితులు ఏర్పడు తున్న నేపథ్యంలో,బీఆర్ ఎస్ నాయకులు వాస్తవాలను పక్కనపెట్టి అర్థంపర్థం లేని విమ ర్శలు చేస్తున్నారని అన్నారు. నీటి విని యోగంపై రైతులు అప్ర మత్తంగా ఉండాలని,అధిక నీరు అవసరమయ్యే వరి సాగు విష యంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బొగ్గు లభ్యత లేని ప్రాంతంలో యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టును నిర్మించి నష్టానికి కార ణమయ్యారని బీఆర్ఎస్ ప్రభు త్వంపై విమర్శలు చేశారు.

స్వర్ణగిరిలో ఘనంగా 4వ రోజు పవిత్రోత్సవాలు

-చిన్న శేష వాహ నంపై దర్శనమిచ్చిన స్వర్ణగిరీ ఘుడు.

తెహెల్కా న్యూస్ భువనగిరి25-10-2026

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి దర్శించుకుని మంగళా శాసనం చేసారు. క్షేత్రానికి విచ్చేసిన చిన్న జీయర్ స్వామికి ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త మానేపల్లి రామా రావు కుటుంబ సమేతంగా పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనం తరం చిన్న జీయర్ స్వామి వారు శ్రీవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం లోని అధ్యయ నత్సవ మంటపంలో చిన్న జీయర్ స్వామి వారు భక్తు లనుద్దేశించి అనుగ్రహ భాషణం చేసారు. ఈ సందర్భంగా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి సమతుల్యత,జల సంర క్షణ ప్రాధాన్యతను భక్తజ నులకు వివరించారు.ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం,నీటి కొరతపై ఆందోళనలు వ్యక్తమవు తున్న నేపథ్యంలోగతంలో వర్షాల కోసం వరుణ యాగాలు నిర్వ హించిన ఆచారాలను స్వామివారు ప్రస్తా వించారు.లోకకల్యాణం,సమస్త ప్రాణుల క్షేమం కోసం స్వర్ణగిరి ఆలయం లోనూ వరుణ యాగం నిర్వహిం చాలని మంగళా శాస నం చేశారు.శ్రీ గోదాదేవి అమ్మవా రి తిరుప్పావైలోని నాలుగోపాశు రాన్ని పఠిస్తూ, శ్రీ మన్నారాయణు డి కృపకు పాత్రులు కావాలని భక్తులకు సూచించారు. మరో రెండు రోజుల్లో స్వర్ణగిరి ఆలయం లో వరుణ యాగం నిర్వ హించే లా సంకల్పం ప్రకటించారు.భక్తి , ఆధ్యాత్మికత భావంతో ఈ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించేలా ఆయన మంగళా శాసనాలతో సూచించారు. పవిత్రో త్సవాలలో భాగంగా ఆదివారం రోజు ఘనం గా ప్రారంభమైన పవిత్రోత్సవాలు ఉదయం చతుస్థా నార్చన కార్య క్రమాన్ని ఆలయ అర్చకులు శాశ్వత కంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలోని లక్ష్మీ మండపంలో ఏర్పాటు చేసిన జా గష్టాలలో అగ్నిప్ర తిష్ట కార్యక్రమా న్ని వేదమం త్రోచ్ఛారణల నడుమ ఘనంగా నిర్వహించారు. వైదిక క్రతువులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతా వరణముతో నిండిపో యింది. పవిత్రోత్సవాలలో భక్తులు పాల్గొ ని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య అనుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త మానేపల్లి రామా రావు చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణలు కుటుంబ సమే తంగా పాల్గొన్నారు. నాలుగవ రోజు సందర్భంగా శ్రీ



వెంకటేశ్వర స్వామి వారు చిన్న శేష వాహనం పై కొలువుదీరి భక్తులకు దివ్య మంగళ రూపాన్ని దర్శన మిచ్చా రు.చిన్న శేషా వాహన సేవలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు గోవింద నామ స్మరణతో మానేపల్లిహిల్స్ స్వర్ణగిరి క్షేత్రాన్ని మార్మోగించారు. చిన్న శేష వాహ నపై విరాజిల్లిన శ్రీవారి దివ్య రూ పం భక్తులకు కనుల పండువగా నిలిచి పొయింది. సాయంత్రం సర్వభూపాల వాహనం పైన ఆల య మాడ వీధులలో తిరుగుతూ భక్తులకు స్వామివారి దివ్య స్వ రూపాన్ని ప్రసాదించారు.స్వామి వారి దివ్య మంగళ రూపాన్ని చూసి భక్తులు ఆనంద పరవశు లయి నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ.

తెహెల్కా న్యూస్ భువనగిరి25-10-2026

2026 అక్టోబర్ 26 తేదీలలో సిఐటియు చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నాన్ జయ ప్రదం చేయండి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మి కులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల ముందు హామీలను అమలు చెయ్యాలి.మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,తక్షణమే 2వ పి ఆర్ సి ని ప్రకటించాలని, కనీస వేతనం రూ. 42000- లు నిర్ణయించాలని,డి ఎ అమలు చేయాలని,డ్రైవర్ల వేతనం 195 00 ఇవ్వా లని, జీవో.నెం. 1181 రద్దు చేయాలని,మరణించిన, అనారోగ్యం పాలైన, ప్రమాదం జరిగి మరణించిన, కార్మికులస్థానం లో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని,పట్టణాల విస్త రణకు అనుగుణంగా సిబ్బంది నియమించాలనిడిమాండ్ చేస్తూ 2026 అక్టోబర్ 26న జరుగుతు న్న మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్త పోరా టంలో పాల్గొనలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ గంధమల్ల మాత య్య సీనియర్ నాయకులు ఊద రి రామచందర్,ఇటికల బిక్షపతి, రవి,సత్యమ్మ,సునీత,వర్మ,మం జుల, రేణుక, బాబు, ఆడేపు వెంక టేష్,శాంతికుమార్,రాణి,కిష్టమ్మ కొండయ్య, రాజలింగం, యాదమ్మ చల్ల రాజయ్య,



రాజేష్, మల్లికార్జున మున్సిపల్ కార్మికులు పాల్గొ న్నారు.

కూకట్‌పల్లిలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

విజయదశమి ఉత్సవం పథసంచలన్‌లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 25

కూకట్‌పల్లి నగర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గణవేష్ ధరించి పథసంచలన్‌లో పాల్గొన్నారు. కూకట్‌పల్లిలోని జెనెసిస్ స్కూల్ వద్ద ప్రారంభమైన పథసంచలన్ ఈస్ట్ కమాన్, తాండ్రపాపారాయుడు సెంటర్, పాత శివాలయం, రామాలయం, శేషాద్రి కాలనీ, వెంకట్రావు నగర్ కాలనీ, శాంతి నగర్ కాలనీల మీదుగా కొనసాగి తిరిగి జెనెసిస్ స్కూల్ వద్ద ముగిసింది. అనంతరం ధ్వజ ప్రణామం, వక్తల పరిచయం, వారి సందేశాలతో విజయదశమి ఉత్సవ సమావేశం ముగిసింది. సమాజంతో కలిసి నడుస్తూ, సమాజ శ్రేయస్సు కోసం సమష్టిగా పనిచేయడమే పథసంచలన్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. క్రమశిక్షణ, ఐకమత్యం, సేవాభావం, సామాజిక సమరసత వంటి విలువలను ప్రజల్లో పెంపొందిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పిందనీ



వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు.

మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయం

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 25 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్య సదుపాయం అందాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వెనువెంటనే ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి ఎల్వోసీని మంజూరు చేయించి నిరుపేదల ఆరోగ్య రక్షకులుగా నిలిచారని అన్నారు. కావున అర్హులైన ప్రతీ పేదవారు మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్వో సి లబ్ధిదా రుల వివరాలకు 125 – గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన మహేందర్ చౌహాన్, తండ్రి జై గోవింద్ (రూ.1,50,000/–) 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్. ఇందిరా తండ్రి సత్యనారాయణ (రూ.2,00,000/–), సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ కు చెందిన టి.రామచంద్ర రావు, తండ్రి సత్యనారాయణ (3,50,000/–) సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ కు చెందిన తల్లారి శిరీష భర్త తల్లారి మల్లేష్ (రూ.2,50,000/–) ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఆగం రాజు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డివిజన్



అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, ప్రవీణ్, సాంబశివరెడ్డి, ప్రవీణ్, శివా నాయక్, సమ్మయ్య యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద నగర్ డివిజన్లో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 25

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఏ సి చైర్మన్ ఆదేశం మేరకు వివేకానంద నగర్ డివిజన్లో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమము రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓట్లు నమోదు కార్యక్రమం ప్రారం భించాం ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు కమిటీ సభ్యులు సూర్యనారాయణ జి ప్రసాద్ నాగేందర్ రెడ్డి టైగర్ పురుషోత్తం వెంకటేశ్వరరావు శ్రీధర్ లక్ష్మీనారాయణ కిషోర్ గ్రానైట్ సూర్యనా రాయణ నందు చైతన్య నాని తదితరులు పాల్గొని ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు జె పురంధర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంలో డిగ్రీ పూర్తయిన వాళ్లు ఓట్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ సూచన మేరకు ఏలినో వర్షా బావ ప్రభావం వలన ప్రజలు ముఖ్యంగా విద్యుత్తు మంచినీరు పొదుపుగా వాడుకోవాల్సిందిగా కాలనీ వాసులకు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జె పురంధర్ రెడ్డి కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు కాలనీవాసులకు తెలియజేస్తున్నారు కావున కాలనీ వాసులు ఓట్లు నమోదు చేసుకోవాల్సిందిగా విద్యుత్తు మంచినీరు పొదుపుగా వాడవల్సిందిగా చేతులెత్తి



నమస్కారాలు అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు తెలియజేస్తున్నాం.

నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులను సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 25

భారతీయ జనతా పార్టీ అనుబంధ యువజన విభాగం భారతీయ యువ మోర్చాలో రంగారెడ్డి జిల్లా (అర్బన్) ఉపాధ్యక్షులుగా పంతంగి హర్ష యాదవ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా (అర్బన్) ఉపాధ్యక్షులుగా ఈలగల సాయి ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్గా ఇప్పిలి సాయికుమార్, ఓల్డ్ బోయినపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా శేఖర్ నియమితులైన సందర్భంగా, నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వ రరావు ని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వ రరావు నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజేశ్వం రావు మాట్లాడుతూ, పార్టీ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, క్షేత్రస్థా



యిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచి ంచారు. రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవుల కంటే పార్టీ కోసం చేసే నిస్వార్థ సేవే ముఖ్యమని పేర్కొంటూ, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, వారి సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఏఐకేఎస్ జాతీయ మహాసభల ను జయప్రదం చేయండి సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

తెహెల్కా న్యూస్ భువనగిరి 25-10-2026

నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో నిర్వహించే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతి మహాసభలను జయప్రదం చే యాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపు నిచ్చారు. జాతీయ మహాసభ సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలో పట్ట ణ కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణసాయు ధ రైతాంగ పోరాటంలో నైజాం దేశముకులను గడగడలాడించి న పోరాట గడ్డమీద నల్లగొండ జిల్లా జరిగే జాతీయ మహాసభ లకు దేశవ్యాప్తంగా సుమారు 2000 మంది రైతు ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. రైతు లు పండించే పండ్లు కూర గాయలు పత్తి మిర్చి వరి పంటల కు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఎల్ నీ నో వాతావరణం లో రైతులను ప్రభుత్వాలు ఆదు కోవాలని ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని రైతు నల్ల చట్టాలను పూర్తిగా ఎత్తివేయాల



ని రైతులకువరి కాకుండా ప్రత్యా న పంటలు వేయాలని ప్రభుత్వం సూచన వరకే చెపుతుంది తప్ప వారికి సరియైనఅవగాహన,రైతు సదస్సులు పెట్టి వారికిపెట్టుబడు లుసహకారాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎం పట్ట ణ కార్యదర్శి మాయ కృష్ణ కార్య వర్గ సభ్యులు గంధమల్ల మాత య్య,బందెల ఎల్లయ్య,వనం రాజు సమావేశంలో పాల్గొన్నారు

అయ్యప్ప స్వామి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 25 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప దీక్షాదారుల కోసం ఈరోజు నుండి డిసెంబర్ 20 వరకు ఏర్పాటు చేసిన మహా అన్న సమారాధన (నిత్య అన్నదాన) కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నాచారం



మురళి యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, ఇంద్రకుమార్ దేవ్, సతీష్, హరిబాబు, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, అయ్యప్ప స్వామి భక్తులు, దీక్షాదారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో శాంతిపూజా, అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 25

కూకట్పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో శాంతిపూజా మరియు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ ఉపా ధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆయన తోపాటు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆలయ చైర్మన్ రాచమళ్ళ బిక్షపతి గౌడ్, బీబ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కర్మా పెంటయ్య, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు తూము సంతోష్, అస్లాం, రాచమళ్ళ శేఖర్ గౌడ్, ఎల్లేష్ యాదవ్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

టీజే డబ్ల్యూ ఏ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులకు సన్మానం



కోదాడ , అక్టోబర్ 25(తెహెల్కా న్యూస్):

తెలుగు జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిం చబడింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఏర్నేని కుసుమ మాట్లాడుతూ, జర్న లిస్టులు, ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో సమా జ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ,సీనియర్ జర్నలిస్ట్ లు,ఏనుగుల వీరాంజనేయులు, కస్తూరి రాములు ,మడూరీ వెంకటేశ్వర రావు, శ్రీహరి, మరి కొంతమంది సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. సందేశం టైమ్స్ జర్న లిస్టులు, జర్నలిస్ట్ యూనియన్ జాతీయ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ ట్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఏకగ్రీవ ఎన్నిక



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 25

26 జిల్లాల ప్రతినిధుల సంపూర్ణ మద్దతుతో నూతన నాయకత్వం ట్రోబాల్ అభివృద్ధికి నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగినఎరోస్ ట్రోబాల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ ట్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శిగా చిత్ర శనాయి, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ట్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టిఎఫ్ఐ) పరిశీలకుడిగా అమన్ శర్మ హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల వేణుగోపాలాచారి, సీనియర్ న్యాయవాది మోక్షజ్ఞ పాల్గొ న్నారు. తెలంగాణలోని 26 జిల్లాలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశంలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరం గం తనపై విశ్వాసం ఉంచిన జిల్లా ప్రతినిధులు, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో ట్రోబాల్ క్రీడను అభివృద్ధి చేయడం, యువ క్రీడాకా రులను ప్రోత్సహించడం, రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో 26 జిల్లాల ప్రతినిధులు, కృష్ణ రాజ్ పుత్, శ్రీరామోజు శివ కుమార్, ఓదెలు యాదవ్, వడ్డెన్న, రవి, అనిల్, వినీషా, అలేఖ్య తదితరులు హాజరయ్యారు.

హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, విజయ డయాగ్నోస్టిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో సి.ఎం.ఈ. కార్యక్రమం



హైదరాబాద్: అక్టోబర్ 25 తెహెల్కా న్యూస్;

హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, విజయ డయాగ్నోస్టిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి.ఎం.ఈ.) కార్యక్రమం హిమాయత్‌నగర్‌లోని జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. హోమియోపతి చికిత్స ద్వారా ప్రయోజనం పొందిన శ్రీమతి రాజ్ రాణి కపూర్ స్మృతికి ఈ కార్యక్రమాన్ని అంకితం చేశారు. రాజ్ రాణి కపూర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ మ్యాట్ అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ, హెచ్ మ్యాట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ నెల నుంచి ప్రతి నెల చివరి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అనుభవజ్ఞులైన హోమియో వైద్యులచే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయ డయాగ్నోస్టిక్స్ బయో కెమిస్ట్ డా. అఫ్రోజ్ హనీఫ్ 'డీకోడింగ్ ది సెల్యులార్ విస్పర్స్' అనే అంశంపై ప్రసంగించారు. కరీంనగర్‌కు చెందిన హోమియో వైద్యుడు డా. మణిద్రుపద్ 'క్లినికల్ కేసెస్ అండ్ ఇన్‌సైట్స్ ఇంటూ రెమెడీ ప్యాటర్న్స్' అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. వైద్య రంగంలో తాజా పరిజ్ఞానాన్ని తెలుసుకోవడంతో పాటు, క్లినికల్ అనుభవాలను పంచుకునేందుకు ఇటువంటి సి.ఎం.ఈ. కార్యక్రమాలు దోహ దపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని హెచ్ మ్యాట్‌తో కలిసి నిర్వహిం చేందుకు సహకరించిన విజయ డయాగ్నోస్టిక్స్ చైర్మన్ డా. ఎస్. సురేందర్ రెడ్డి, సీఈఓ సుప్రిత రెడ్డిలకు అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం హెచ్ మ్యాట్ తరఫున కార్యక్రమ స్పాన్సర్ రాజ్ కిషోర్ కపూర్ చారిటీస్ మేనేజింగ్ ట్రస్టీ వై.ఎస్.వి. ప్రసాద్‌తో పాటు విజయ డయాగ్నోస్టిక్స్ మార్కెటింగ్ బృందానికి చెందిన టి. రాఘవేంద్ర, టి. విజేందర్ సింగ్, టి. మల్లికార్జున్ రెడ్డి, ఎ.ఎస్. అరుణ్ కుమార్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, హోమియోపతి వైద్యులు, వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,42,590	10gms
22 kt	₹	1,30,700	10gms
SILVER	₹	2,02,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

బండారి లేఔట్ డివిజన్ లో పట్టభద్రుల ఓటు నమోదు అవగాహనా సదస్సు

-అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు కావాలి: కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 25 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బండారి లేఅవుట్ డివిజన్,పూజిత ఎంక్లేవ్ లో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు అవగాహనా సదస్సు బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పట్టభద్రులు ఓటరు నమోదుపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామ రామ్ మోహన్ రెడ్డి ఓటు వేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని హన్మంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,డివిజన్ మహిళా అధ్యక్షురాలు నన్నపనేని యశోద దేవి, మురళి, ఆలేటి శ్రీనివాస్ రావు, మౌళేశ్వర్ రావు, రాయల దీపక్ సిద్దనోల సంజీవ్ రెడ్డి, పూజిత ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వసూలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ పిలుపు -- కరీంనగర్ సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 25 : తెహెల్కా న్యూస్

కరీంనగర్ ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన "ఓట్ బచావో -- దేశ్ బచావో" కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ , ఏఐసీసీ పరిశీలకులు ఎస్. శరత్ తో కలిసి పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ సూచనల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ఓటు హక్కు పరిరక్షణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి జన సమీకరణ, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు &ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, ఆల్‌ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మహిళా జర్నలిస్టుల జాతీయ సదస్సు వారి హక్కులకు వేదికగా మారింది!





అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU), మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా (MEFI), మరియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్న లిస్ట్స్ యూనియన్ (TUWJ) సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళా జర్న లిస్టుల రెండు రోజుల జాతీయ సదస్సు హైదరా బాద్‌లో ప్రారంభమైంది. తమ హక్కుల పరిరక్షణ, ఐక్య పోరాటానికి పిలుపు నిస్తూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వందలాది మంది మహిళా జర్న లిస్టులు ఇక్కడ సమావేశమయ్యారు.

ముఖ్య అతిథిగా ప్రసంగించిన రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ (సీతక్క), వారు కేవలం రాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కుల కోసమే పోరాడు తున్నారని నొక్కి చెప్పారు. మైక్రోఫోన్ పట్టుకుని ప్రశ్నలు అడుగు తున్న మహిళను ఎన్నడూ శత్రువుగా చూడకూ డదని ఆమె స్పష్టం చేశారు. అనంతరం, వృత్తి సమగ్రతను కాపాడటానికి ప్రతి సమా చారంలోని వాస్తవాలను సరిచూసుకోవాలని విశ్రాంత హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ రాధారాణి జర్నలి స్టుల కు సూచిం చారు. ప్రతి మీడియా సంస్థలో POSH (లైంగిక వేధింపుల నివారణ) చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కూడా ఆమె కోరారు. మల్కాజిగిరి డీసీపీ సుమతి, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డితో సహా ఇతర ప్రము ఖులు కూడా ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

నారాయణఖేడ్ అంబేద్కర్ భవన్ లో పి.ఆర్.టి.యు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అంబాజీ సార్ కి ఘనంగా పుట్టినరోజు వేడుకలు,



తెహెల్కా న్యూస్, అక్టోబర్ 25, నారాయణఖేడ్, ప్రతినిధి:

పి.ఆర్.టి.యు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అంబాజీ సార్ గారికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అంబాజీ సార్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని అంబాజీ సార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు విశ్వనాథ్ దేవరాజ్, నేషనల్ ఉమెన్ రైట్స్ సోషల్ జస్టిస్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ పండరి, బీజేపీ నాయకులు సాయిరాం, పి.ఆర్.టి.యు. కంగ్టి మండల అధ్యక్షులు సన్ శెట్టి, టి.ఎస్.యు.టి.ఎఫ్. నారాయణఖేడ్ మండల అధ్యక్షులు ఏసుదాస్, ఉపాధ్యాయులు నరసింహులు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబాజీ సార్‌కు మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సి.ఎస్.ఐ చర్చిలో సీపీ గౌష్ ఆలం ప్రత్యేక ప్రార్థనలు



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 25:కరీంనగర్ ప్రతినిధి :



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా స్థానిక సిఎస్ఐ చర్చిలో కరీం నగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమా జ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని చర్చి పాస్టర్లు, ఫాదర్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. అలాగే పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది క్షేమం, ప్రజలందరి సంక్షేమం మరియు సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని కోరుతూ చర్చి ప్రతినిధులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ సమాజ శాంతి కోసం ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీతో పాటు ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, టౌన్ మరియు ట్రాఫిక్ సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫూలే--అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

-మణిక్యమ్మ నగర్‌లో పాస్ ఆధ్వర్యంలో మహనీయుల స్ఫూర్తి సభ





తెహెల్కా న్యూస్ అక్టోబర్ 25 హైదరాబాద్:

మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రి బాయి ఫూలే,డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తదితర మహనీయులు చూపిన మార్గంలో పయనిస్తూ విద్య, సామాజిక సమానత్వం,సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతి రావు ఫూలే ద్విశత జయంతి ఉత్సవాల సందర్భంగా ఫూలే--అంబేడ్కర్ ఆలోచనా సమితి (పాస్) ఆధ్వర్యంలో ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణిక్యమ్మ నగర్‌లో మహనీయుల స్ఫూర్తి సభ నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో పలువురు వక్తలు మహనీయుల జీవి తాలు, పోరా టాలు, సమాజానికి వారు అందించిన సేవలను వివరిం చారు.ఈ సందర్భంగా పాస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.ఏ.మాలిక్ మాట్లా డుతూ.. మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే, పెరి యార్ రామ స్వామి నాయకర్,నారాయణ గురు, ఛత్రపతి సాహూ మహారాజ్,డాక్టర్ బీఆర్ అంబేడ్కర్,మాన్యవర్ కాన్షీరామ్ వంటి మహనీయులు సామాజిక అసమానతలను ఎదుర్కొ ంటూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం విశేషంగా కృషి చేశారని వివరించారు.వారి ఆశయాలు నేటి సమా జానికి కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. మహనీయుల పోరాట స్ఫూర్తిని భావిత రాలకు అందించ డంతోపాటు విద్య, సామాజిక చైతన్యం, సమాన హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సభలో చర్చించారు. అనంతరం రిటైర్డ్ డీఎస్పీ మదనం గంగాధర్ ప్రసంగిస్తూ.. మహనీ యుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనిత, రమేష్ కుమార్, వివేక్ వర్ధన్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిన ఈ సమావేశం మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పానికి వేదికగా నిలిచింది.

ఆలేరులో ఘనంగా అలయ్ భలయ్

-పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

-శాసనమండలి విప్ అద్దంకి దయాకర్

-మాజీమంత్రి మోతపల్లి నరసింహులు



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 25 ఆలేరు:

రాజకీయాల కతీతంగా, కులమతాలకతీతంగా ఆప్యాయత, ఆత్మీయత, ప్రేమానురాగాలకు ప్రతీక అలాయి బలాయి కార్యక్రమమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని వైయస్సార్ గార్డెన్ లో ఆదివారం బంద్రు ఫౌండేషన్,రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణి భాస్కర్ నిర్వహిం చిన అలాయి భలాయి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆత్మీయంగా కౌగిలించుకొని, ఆనందంగా పలకరించుకొని ప్రేమానురాగాలని పంచుకోవడం మనుషుల మధ్య ద్వేషాలకు తావు లేని మంచి కార్యక్రమం అలాయి భలయి అని అన్నారు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలను ఒకే వేదికపై కలిపిన బంద్రు ఫౌండేషన్ ను దత్తాత్రేయ అభినందించారు. హైదరాబాదు వరకు పరిమితమైన అలైబాలై కార్యక్రమాన్ని గ్రామాలకు తీసుకువచ్చిన ఘనత బంద్రు శోభారాణి భాస్కర్ దని అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిఏ కమిషన్ చైర్మన్ భూ రెడ్డి అయోధ్య రెడ్డి, మాజీ మంత్రి మోత్కు పల్లి నరసింహులు, భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, బిజెపి రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర నాయకులు గోద శ్రీరాములు జిల్లా కార్యదర్శి దామోదర్, గాయకుడు నల్గొండ గద్దర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు పాడిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి అతిథులుకు ఈ సందర్భంగా బంద్రు ఫౌండేషన్ తరపున శోభారాణి భాస్కర్లు జ్ఞాపకలను అందజేశారు.

హక్కుల కోసం పోరాటం, దానధర్మాల కోసం విజ్ఞప్తి కాదు

-మంత్రి సీతక్క వివరణ

-నిజం వెలికితీయడమే పాత్రికేయుల ప్రాథమిక కర్తవ్యం: జస్టిస్ జి. రాధారాణి

-డెస్క్ పరిధిని దాటి - క్షేత్రస్థాయి రిపోర్టింగ్‌ను స్వీకరించండి

-ఒక అడుగు ముందుకు వేయండి: సి.పి. సుమతి

-మహిళా పాత్రికేయుల ఐక్య పోరాటానికి వేదికగా నిలిచిన హైదరాబాద్ సదస్సు



హైదరాబాద్ బ్యూరో తెహెల్కా న్యూస్:

"మేము రాజ్యాంగం మాకు కల్పించిన హక్కుల కోసం పోరాడుతున్నాము; మేము ఎవరి నుండీ దానధర్మాలు కోరడం లేదు. మైక్రోఫోన్ పట్టుకుని ప్రశ్నలు అడిగే మహిళ శత్రువు కాదు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే పాత్రికేయుల గొంతులను ఎవరూ అణచివేయలేరు," అని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి దానసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU), మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా (MEFI), మరియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (TSWJU) సంయుక్తంగా నిర్వహించిన మహిళా జర్నలిస్టుల కోసం రెండు రోజుల జాతీయ సదస్సు, శనివారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజా హోటల్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది మహిళా జర్నలిస్టులు హాజరైన ఈ సదస్సు, మహిళా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణపై దృష్టి సారిస్తుంది.

-నిజాన్ని వెలికితీయడమే జర్నలిజం యొక్క ప్రాథమిక కర్తవ్యం: జస్టిస్ జి. రాధారాణి

పదవీ విరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తి మరియు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ప్రస్తుత అధ్యక్షురాలు అయిన జస్టిస్ జి. రాధారాణి, సమాజంలోని అసత్యాలను బహిర్గతం చేసి, సత్యాన్ని వెలుగులోకి తీసుకురావడమే జర్నలిజం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని నొక్కి చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) స్వేచ్ఛకు హామీ ఇస్తుండగా, ఆర్టికల్ 19(2) దానికి సంబంధించిన బాధ్యతలను గుర్తు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఏఐ మరియు డిజిటల్ మీడియా ఉన్న ఈ యుగంలో, విశ్వసనీయతను కాపాడుకోవడానికి 'వాస్తవాల తనిఖీ' (ఫ్యాక్ట్-చెకింగ్) చాలా అవసరమని ఆమె ఉద్ఘాటించారు.మీడియా సంస్థలు, కార్యాలయాల్లో 'లైంగిక వేధింపుల నివారణ (పోష్) చట్టం'ను సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

-ఫీల్డ్ రిపోర్టింగ్‌లో మహిళా జర్నలిస్టులు ధైర్యంగా ముందడుగు వేయాలి: సిపి సుమతి

మహిళా జర్నలిస్టులు తమను తాము కార్యాలయానికే పరిమితం చేసుకోకూడదు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి మాట్లాడుతూ, మహిళా పాత్రికేయులు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి, ఫీల్డ్ రిపోర్టింగ్‌లో ముందుండాలని ఆకాంక్షించారు. ఏదైనా సమస్యను సమర్థవంతంగా విశ్లేషించే సామర్థ్యం మహిళలకు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మరోవైపు, కర్ణాటక మీడియా అకాడమీ చైర్ఎర్సన్ అయేషా బసమ్ మాట్లాడుతూ, వార్తా సంస్థలలో పనిచేసే మహిళలు తమ ప్రతిభను చాటుకోవాలని, మానవీయ కోణానికి ప్రాధాన్యతనిచ్చే కథనాలను తెలుగులోకి తీసుకురావాలని సూచించారు.

-విధుల నిర్వహణలో దాడుల పట్ల కఠిన వైఖరి

వృత్తిపరమైన విధులు నిర్వహిస్తున్న మహిళా పాత్రికేయులపై జరుగుతున్న దాడులను, అలాగే సోషల్ మీడియా వేదికల్లో వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సాగుతున్న ప్రచారాలను నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU) అధ్యక్షుడు అల్విందర్ సింగ్ అమ్మా, సీతారా చోప్రా వంటి పాత్రికేయులు ఇటీవల ప్రదర్శించిన ధైర్యాన్ని అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీకి చెందిన కె. శ్రీనివాస్ రెడ్డి; IJU నాయకులు డి. అమర్, వై.ఎస్. శ్రీనివాస్, డి. సోమసుందర్; TUWJ రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామారావు; సీనియర్ పాత్రికేయులు స్వప్న, రానేశ్వర కళ్యాణం, అట్టలూరి అరుణ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (HMWS&SB) జాయింట్ డైరెక్టర్ ఏ. శ్రీనివాస్ ఏసీబీ కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్.తెహెల్కా న్యూస్



హైదరాబాద్, ఖైరతాబాద్‌లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు జాయింట్ డైరెక్టర్ వద్ద లెక్కల్లో లేని నగదు పట్టుబడింది. ఖైరతాబాద్‌లోని ఎన్‌ఐఓడీ కార్యాలయంలో పనిచేసే ఒక ఉన్నతాధికారి, అక్రమంగా వసూలు చేసిన నగదును తన వద్ద ఉంచుకుని, కార్యాలయం నుండి నివాసానికి వెళ్తున్నారనే సమాచారం అజ్ఞాత వ్యక్తి ద్వారా ఏసీబీ కి అందింది. దీనిపై ఏసీబీ సిటీ రేంజ్-II బృందం నిఘా ఉంచింది. 24-10-2026న సాయంత్రం సుమారు 7:00 గంటల సమయంలో, హైదరాబాద్‌లోని రాజ్ భవన్ రోడ్డులో ఉన్న మెట్రో రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా 'TS08 GQ 3699' నంబర్ గల మారుతి స్విఫ్ట్ కారును అధికారులు ఆపారు. ఈ వాహనం HMWS&SB జాయింట్ డైరెక్టర్ ఏ. శ్రీనివాస్‌కు చెందినదని నిర్ధారించారు. ఏసీబీ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీలో, సదరు కారులో ఏ. శ్రీనివాస్ వద్ద రూ. 2,40,000 (రెండు లక్షల నలభై వేల రూపాయలు) లెక్కల్లో లేని నగదు లభ్యమైంది. కార్యాలయం నుండి తిరిగి వస్తున్నప్పుడు ఇంత నగదు ఎందుకు ఉంచుకున్నారని ప్రశ్నించగా, ఆయన సరైన సమాధానం చెప్పకుండా పొంతన లేని వివరణలు ఇచ్చారు. దీనిని బట్టి, అవినీతి కోణంలో విచారించేందుకు, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఆదాయపు పన్ను శాఖకు (Income Tax Department) సమాచారం అందించేందుకు, ఆ నగదును పంచనామా ద్వారా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

-టోల్ ఫ్రీ నంబర్: 1064

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెలంగాణ ఏసీబీ ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB) మరియు ఎక్స్ (X/గతంలో ట్విట్టర్ - @Telangana ACB) ద్వారా సంప్రదించవచ్చు. అలాగే, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంచబడింది. ఫిర్యాదుదారుని పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. పి.ఆర్.ఓ. (P.R.O.), అవినీతి నిరోధక శాఖ (ACB), తెలంగాణ, హైదరాబాద్.

తెలంగాణ సంస్కృతి,సోదరభా వానికి ప్రతీక అలయ్ బలయ్ వేడుకలు

తెహెల్కా న్యూస్ భువనగిరి25-10-2026



ఆలేరులో మహిళా సహకార అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ బంద్రు శోభారాణి ఆధ్వర్యంలో బంద్రు ఫౌం డేషన్ నిర్వహించిన అలయ్ బలయ్ వేడుకల్లో మాజీ కేంద్ర మంత్రి, మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర సింహు లుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సం స్కృతి, సంప్ర దాయాలు, ఆత్మీ యత, సోదర భావానికి ప్రతీకగా నిలిచే అలయ్ బలయ్ విశిష్టత ను ప్రస్తావిం చాను.కుల,మత, రాజకీయ భేదాలకు అతీ తంగా ప్రజలందరినీ ఒక్కటిగా చేర్చే ఈ గొప్ప సంప్రదా యం సామాజిక ఐక్యతను మరింత బలో పేతం చేస్తుంది. ఈ సాంస్కృతిక వార సత్వాన్ని భావి తరాలకు అందిం చడం మనందరి బాధ్యత. ఈ వేడుకలను నిర్వహిస్తున్న బంద్రు శోభారాణిని, బంద్రు ఫౌండేషన్ ను అభినందిం చాను. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,అరు ణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేం దర్ రెడ్డి, చైర్మన్ బోరెడ్డిఅయోధ్య రెడ్డి,TPCC మహిళా అధ్య క్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

బిజినెస్

ఫిన్‌ఫ్లుయెన్సర్ అవధూత్ సాఠేకు సెబీ భారీ షాక్



ప్రముఖ ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లుయెన్సర్ (ఫిన్‌ఫ్లుయెన్సర్) అవధూత్ సాఠే, ఆయన నేతృత్వంలోని సంస్థపై మార్కెట్ నియంత్రణ సంస్థ 'సెబీ' కఠిన చర్యలు చేపట్టింది. స్టాక్ మార్కెట్ శిక్షణ ముసుగులో మదుపర్ల నుంచి సేకరించిన రూ. 546.17 కోట్లను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది.వివరాల్లోకి వెళితే.. అవధూత్ సాఠే ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎన్‌టీఏపీఎల్) అనే సంస్థ స్టాక్ మార్కెట్ విద్య పేరిట సోషల్ మీడియా వేదికగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అయితే, సెబీ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతి లేదా రిజిస్ట్రేషన్ లేకుండానే ఈ సంస్థ పెట్టుబడి సలహాలు, రీసెర్చ్ అనలిస్ట్ సేవలు అందిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ నేపథ్యంలో మదుపర్ల నుంచి వసూలు చేసిన రూ. 546.17 కోట్లతో పాటు దానికి అదనంగా రూ. 67.87 కోట్ల వడ్డీని కూడా చెల్లించాలని సెబీ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ సంస్థతో పాటు దాని వ్యవస్థాపకుడు అవధూత్ సాఠే, డైరెక్టర్ గౌరీ అవధూత్ సాఠేలపై కలిపి మొత్తం రూ. 11.5 కోట్ల జరిమానా విధించింది. అంతేకాకుండా మదుపర్లకు నగదు వాపసు ప్రక్రియ పూర్తయ్యే వరకు లేదా రెండేళ్ల పాటు (ఏది ఆలస్యమైతే అది) అవధూత్ సాఠే మరియు ఆయన సంస్థ సెక్యూరిటీల మార్కెట్‌లో లావాదేవీలు నిర్వహించకుండా సెబీ నిషేధం విధించింది.

9 ఏళ్లపాటు వచ్చినవి.. రెండేళ్లలో వెనక్కి పోయె..



ఏడాదిలో ఇప్పటివరకు డీఐఐలు నికరంగా రూ. 5 లక్షల కోట్లకు పైగా విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎ?ఫఐఐ) తిరుగుబాట పట్టారు. మన స్టాక్ మార్కెట్లోని పెట్టుబ డులను వేగంగా బయటికి తరలిస్తున్నారు. 9 ఏళ్ల పాటు పెట్టిన పెట్టుబడులను గడిచిన రెండేళ్లలో వెనక్కి తీసుకున్నారు. దాంతో గత 11 ఏళ్ల కాలానికి విదేశీ పెట్టుబడులు సున్నాకు పడిపోయాయి. 2015 అక్టోబరు నుంచి 2024 సెప్టెంబరు వరకు భారత ఈక్విటీ మార్కెట్లో 6,350 కోట్ల డాలర్ల (రూ.6.03 లక్షల కోట్ల పైమాటే) మేర ఇన్వెస్ట్ చేసిన ఎఫ్ఐఐలు.. 2024 అక్టోబరు నుంచి ఇప్పటివరకు దాదాపు 6,360 కోట్ల డాలర్ల (రూ.6.04 లక్షల కోట్లు) సొమ్మును బయటి మార్కెట్లకు తరలించేశారు.

ఈ ఏడాదిలో 3.12 లక్షల కోట్లు వెనక్కి

గత ఏడాది నికరంగా రూ.1.66 లక్షల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్న ఎఫ్ఐఐలు.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు (అక్టోబరు 23 నాటికి) దాదాపు రూ.3.12 లక్షల కోట్లను బయటికి తరలించేశారు. గత ఏడాదితో పోలిస్తే 2026లో 9 నెలల 23 రోజుల్లోనే దాదాపు రెండింతల పెట్టుబ డులను మన దేశం దాటించేశారు. ఈ నెలలోనే దాదాపు రూ.52,000 కోట్లు ఉపసంహరించుకు న్నారు. ఎఫ్ఐఐలు అమ్మకాలు పోటెత్తిస్తున్న ప్పటికీ, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల (డీఐఐ) భారీ కొనుగోళ్లు మన మార్కెట్‌కు అండగా నిలుస్తున్నాయి. ఈ

భారత్ పారిశ్రామికోత్పత్తి వృద్ధికి బ్రేక్?.. సెప్టెంబర్‌లో 6 శాతానికి తగ్గొచ్చని అంచనా!



అక్టోబర్ 25: ఆగస్టు నెలలో 8 శాతంగా నమోదైన భారత పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి రేటు, సెప్టెంబర్ 2026 నాటికి 6 శాతానికి మందగించవచ్చని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ పరిశోధనా నివేదికలో అంచనా వేసింది. క్యాపిటల్ గూడ్స్ ఉత్పత్తి తగ్గడం, మైనింగ్ రంగంలో బలహీనత కొనసాగడమే ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెల పారిశ్రామిక ఉత్పత్తి పట్టిక గణాంకాలను అక్టోబర్ 28న విడుదల చేయనున్న నేపథ్యంలో ఈ గణాంకాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.క్యాపిటల్ గూడ్స్: పెట్టుబడుల సూచీగా భావించే క్యాపిటల్ గూడ్స్ ఉత్పత్తి వృద్ధి రేటు ఆగస్టులోని 16.9 శాతం నుంచి సెప్టెంబర్‌లో భారీగా పడిపోయి 2.2 శాతానికి చేరుకోవచ్చని అంచనా వేసింది. తయారీ రంగం : మాన్యుఫ్యాక్చరింగ్ రంగ వృద్ధి 9 శాతం నుంచి 6.3 శాతానికి పరిమితం కావచ్చు.గృహ వినియోగ వస్తువులు : ఈ రంగం వృద్ధి 11.1 శాతం నుంచి 3.1 శాతానికి మందగించవచ్చు. గనుల తవ్వకం: మైనింగ్ రంగం ఆగస్టులో 5.6 శాతం క్షీణించగా, సెప్టెంబర్‌లో మరింత తగ్గి -8 శాతానికి చేరుకునే ప్రమాదం ఉంది. విద్యుత్ రంగం : విద్యుత్ ఉత్పత్తి రంగం పురోగతి సాధిస్తూ ఆగస్టులోని 12.3 శాతం నుంచి 15.6 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. మౌలిక సదుపాయాలు, నిర్మాణం : నిర్మాణ రంగ వస్తువుల ఉత్పత్తి 6.4 శాతం నుంచి 7.8 శాతానికి మెరుగుపడనుంది. సానుకూల అంశాలు, భవిష్యత్ సవాళ్లు గ్రామీణ, వాహన విక్రయాలు: వర్షాకాలం ప్రభావం ఉన్నప్పటికీ, రెండు చక్రాల వాహనాల విక్రయాలు 33.4 శాతం, ప్రయాణికుల వాహనాల విక్రయాలు 23.3 శాతం పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి బలంగా ఉందనడానికి సంకేతంగా నిలిచాయి. రాబోయే సవాళ్లు: వర్ష పాతం తగ్గడం వల్ల వచ్చే ముప్పు, ముడి సరుకుల ధరలు పెరగడం, అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల సరఫరా వ్యవస్థలకు కలిగే అంతరాయాలు రాబోయే రోజుల్లో పారిశ్రామిక రంగానికి సవాలుగా మారవచ్చని నివేదిక హెచ్చరించింది.

స్పోర్ట్స్

ఒక్క ఓవర్ చాలు.. మ్యాచ్ మనవైపు తిప్పుకోవచ్చని నమ్మాం: నితీశ్ కుమార్ రెడ్డి



న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఒక్క భారీ ఓవర్ వస్తే చాలు, మ్యాచ్ ఫలితాన్ని మనవైపు తిప్పుకోవచ్చనే బలమైన నమ్మకంతోనే తాము ఆడామని భారత యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి వెల్లడించాడు. శనివారం హాగ్లీ ఓవల్ మైదానంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో, ఓటమి అంచున ఉన్న టీమిండియాను తిలక్ వర్మతో కలిసి నితీశ్ అద్భుత భాగస్వామ్యంతో విజయతీరాలకు చేర్చాడు. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 181 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, ఒకానొక దశలో 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆపై 15వ ఓవర్లో నమన్ ధీర్ కూడా పెవిలియన్ చేరడంతో టీమిండియా ఓటమి ఖాయమనిపించింది. ఆ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన నితీశ్ (26లి), తిలక్ వర్మతో (51లి) కలిసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఈ తెలుగు ఆటగాళ్ల ద్వయం ఏడో వికెట్‌కు కేవలం 30 బంతుల్లోనే 69 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున ఏడో వికెట్‌కు ఇదే అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం.మ్యాచ్ అనంతరం నితీశ్ మాట్లాడుతూ, "నేను క్రీజులోకి వచ్చినప్పుడు మా ఇద్దరి మధ్య ఒకటే చర్చ జరిగింది. ఒక్క భారీ ఓవర్ పడితే చాలు, ఒత్తిడి మొత్తం బౌలర్ల వైపు మళుతుందని మేం బలంగా నమ్మాం. టీ20 ఫార్మాట్‌లో అదే కీలకం. వికెట్ల మధ్య చురుగ్గా పరుగెత్తాం, మంచి బంతులకు కూడా రెండు పరుగులు తీశాం. చెత్త బంతులను బౌండరీలకు తరలించాం. దీంతో బౌలర్లు ఒత్తిడికి గురవడం మేం గమనించాం. అక్కడే మ్యాచ్ మా చేతుల్లోకి వచ్చింది" అని వివరించాడు. చివరి ఐదు ఓవర్లలో 68 పరుగులు అవసరమైన దశలో, 18వ ఓవర్‌లో 17, 19వ ఓవర్‌లో 18 పరుగులు రాబట్టారు. చివరి ఓవర్‌లో 11 పరుగులు అవసరం కాగా, ప్రొఫెషనల్ ఆటతీరుతో నితీశ్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ విజయాన్ని ఖాయం చేశారు. "ఆ సమయంలో ప్రశాంతంగా ఉండటం ముఖ్యం. బౌలర్ ఎలా బౌలింగ్ చేస్తాడో అంచనా వేయాలి. క్రీజులో నిలబడితే సరైన సమయం అదే వస్తుంది. ప్రతిసారీ ఇది జరగకపోవచ్చు, కానీ నమ్మకంతో ఆడాలి" అని నితీశ్ తెలిపాడు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి సందేశం పంపారని అడగ్గా, "గంభీర్ సార్ ఎప్పుడూ ఒకటే చెబుతారు. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా మనల్ని మనం నమ్ముకోవాలని అంటారు. మేం అదే చేశాం. మాపై ఎలాంటి అదనపు ఒత్తిడి పెట్టలేదు" అని నితీశ్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌తో కివీస్ బౌలర్లు మాట్ హెన్రీ, డఫ్ఫీ తమను తీవ్రంగా ఒత్తిడిలోకి నెట్టారని, కానీ చివరికి తాము విజయం సాధించడం ఆనందంగా ఉందని అన్నాడు. ఇరు జట్ల మధ్య మూడో టీ20 అక్టోబర్ 27న వెల్లింగ్‌టన్‌లో జరగనుంది.

"నువ్వుంటే చాలు గెలుస్తాం".. కోచ్‌ల నమ్మకాన్ని నిలబెట్టిన తిలక్ వర్మ

న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత జట్టు అద్భుత విజయం సాధించింది. ఓటమి అంచున నిలిచిన జట్టును యువ సంచలనం తిలక్ వర్మ తన అద్భుత బ్యాటింగ్‌తో గెలిపించాడు. క్రైస్ట్‌చర్చ్‌లోని హేగ్లీ ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో, 181 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ చివరి ఓవర్‌లో విజయాన్ని అందుకుంది. కేవలం 26 బంతుల్లో అజేయంగా 51 పరుగులు చేసిన తిలక్ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.మ్యాచ్ అనంతరం తిలక్ వర్మ మాట్లాడుతూ, తన అద్భుత ఇన్నింగ్స్ వెనుక ఉన్న స్ఫూర్తిని వెల్లడించాడు. "ఈ రోజు ఆటకు ముందు, నేను కోచ్ గౌతమ్ గంభీర్ సర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ సర్‌తో మాట్లాడాను. వారు నాతో ఒక్కటే చెప్పారు, 'మేమంతా నిన్ను నమ్ముతున్నాం, యావత్ భారత్ నిన్ను నమ్ముతోంది. నువ్వు ఆఖరి వరకు క్రీజులో ఉంటే, కచ్చితంగా మ్యాచ్ గెలిపిస్తావు' అని. వారి మాటలే నా మదిలో మెదిలాయి. అందుకే ఆటను వీలైనంత ముందుకు తీసుకెళ్లాలనుకున్నాను" అని తిలక్ వివరించాడు. ఒక దశలో 10.5 ఓవర్లకు 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి భారత్ తీవ్ర కష్టాల్లో పడింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, ముందుగా నమన్ ధీర్ (17 బంతుల్లో 31)తో కలిసి ఆరో వికెట్‌కు 42 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. నమన్ ఔటైన తర్వాత, మరో తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 26 నాటౌట్) క్రీజులోకి వచ్చాడు.ఇద్దరు తెలుగు ఆటగాళ్లు కలిసి కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఓటమి ఖాయమనుకున్న దశ నుంచి అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును విజయ తీరాలకు చేర్చారు. వీరిద్దరూ కలిసి అజేయంగా 69 పరుగులు జోడించి, మరో బంతి మిగిలి ఉండగానే భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ తర్వాత "నితీశ్ రెడ్డి, నేను.. కలిసి మ్యాచ్‌ను ముగించడం చాలా ఆనందంగా ఉంది" అని తిలక్ చెప్పడం విశేషం.

మెరుపు ఇన్నింగ్స్‌తో తిలక్ అదరగొట్టాడు.. అతనికి ఆ ఫార్మాట్‌లో కూడా అవకాశం ఇవ్వాలి: మాజీ కెప్టెన్ అజారుద్దీన్



న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో అద్భుత ప్రదర్శనతో జట్టును గెలిపించిన యువ సంచలనం తిలక్ వర్మపై టీమిండియా మాజీ కెప్టెన్, తెలంగాణ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ప్రశంసల వర్షం కురిపించారు. తిలక్ కేవలం పొట్టి ఫార్మాట్‌కే పరిమితం కాకుండా, టెస్టు క్రికెట్‌లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఒత్తిడిలో తిలక్ చూపిన పరిణతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.న్యూజిలాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఒక దశలో భారత జట్టు ఓటమి అంచున నిలిచింది. కేవలం 70 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, నితీశ్ రెడ్డితో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా తిలక్ తన ఇన్నింగ్స్‌ను ఎంతో పరిణతితో నిర్మించాడు. ఆరంభంలో వికెట్ల పతనాన్ని అడ్డుకునేందుకు నెమ్మదిగా ఆడి, క్రీజులో కుదురుకున్న తర్వాత తన అసలు స్వరూపం చూపించాడు.17 ఓవర్లు ముగిసేసరికి 13 బంతుల్లో 17 పరుగులు మాత్రమే చేసిన అతను, ఆ తర్వాత గేర్ మార్చాడు. చివరి ఓవర్లలో బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 26 బంతుల్లోనే 51 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి నితీశ్ రెడ్డి (13 బంతుల్లో 26 నాటౌట్) చక్కటి సహకారం అందించడంతో భారత్ థ్రిల్లింగ్ విజయాన్ని అందుకుంది.ఈ మ్యాచ్ అనంతరం న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐతో మాట్లాడుతూ అజారుద్దీన్, తిలక్ ఆటతీరుపై సంతోషం వ్యక్తం చేశారు. "తిలక్ వర్మ ఒక అద్భుతమైన ఆటగాడు. అతను టెస్టు క్రికెట్ ఆడే అవకాశం రావాలని నేను ప్రార్థిస్తున్నాను.

రజనీకాంత్ 'ధర్మన్'లో నయనతార


ఐదోసారి జంటగా బ్లాక్‌బస్టర్ జోడీ!





సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ధర్మన్' గురించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో కథానాయికగా లేడీ సూపర్‌స్టార్ నయనతార నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గత కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి తెరదించుతూ, దర్శకుడు అశ్వత్ మారిముత్తు సోషల్ మీడియా వేదికగా ఆమెకు స్వాగతం పలికారు. దీంతో రజనీ-నయన్ అభిమానులు సంబరాలు చేసుకుం టున్నారు. ఆదివారం సాయంత్రం 'ధర్మన్' చిత్ర నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, తమ సోషల్ మీడియా ఖాతాలో "కొన్ని కళ్లు అన్నీ చెప్పేస్తాయి. ఆ తేజస్సు రాబోతోంది" అంటూ ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. ఆ తర్వాత కొద్ది గంటలకే దర్శకుడు అశ్వత్ మారిముత్తు స్పందిస్తూ, నయనతారను ట్యాగ్ చేసి "మా టీమ్‌లోకి స్వాగతం మేమ్" అని పోస్ట్ చేయడంతో ఈ వార్త ఖరారైంది. రజినీకాంత్, నయనతార కాంబినేషన్ వెండితెరపై ఎప్పుడూ ప్రత్యేకమే. వీరిద్దరూ కలిసి ఇప్పటివరకు 'చంద్రముఖి' (2005), 'కుచేలన్' (2008), 'దర్బార్' (2020), 'అన్నాత్తే' (2021) చిత్రాల్లో నటించారు. ఇప్పుడు 'ధర్మన్' వీరి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదో సినిమా కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటికే ఈ సినిమా మూడు షెడ్యూళ్ల చిత్రీకరణ పూర్తి చేసుకున్నట్లు దర్శకుడు గతంలోనే ప్రకటించారు. ఇటీవల మైసూర్ షెడ్యూల్‌లో పాల్గొన్న నటి రాశీ ఖన్నా, రజినీకాంత్, రామ్ పోతినేనితో కలిసి ఉన్న ఫోటోలను పంచుకున్నారు. "మైసూర్‌లో ఉదయాన్నే రజనీ సార్, రామ్‌తో కలిసి వర్కౌట్లు, ఆలయాల సందర్శన, నవ్వులతో గడిపాను" అంటూ ఆమె చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. లోకనాయకుడు కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్. డిస్నీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. భారీ తారాగణం, ప్రముఖ సాంకేతిక నిపుణులతో 'ధర్మన్' చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

రష్మికకు మద్దతుగా జావేద్ అక్తర్.. కానీ ఒకే ఒక్క పొరపాటుతో చర్చ!





ప్రముఖ సినీ గీత రచయిత జావేద్ అక్తర్, నటి రష్మిక మందన్నకు మద్దతుగా నిలిచారు. అయితే, ఈ క్రమంలో ఆయన చేసిన ఒక చిన్న పొరపాటు ఇప్పుడు సోషల్ మీడి యాలో పెద్ద చర్చకు దారితీసింది. రష్మిక హిందీ ఉచ్ఛారణ, యాసపై వస్తున్న ట్రోలింగ్‌ను ఖండిస్తూ జావేద్ అక్తర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. కానీ, ఆయన రష్మికను 'తమిళ నటి'గా సంబోధించడంతో నెటిజన్లు ఆయన తప్పును సరిదిద్దారు. అసలేం జరిగింది? నటి రష్మిక మందన్న హిందీలో మాట్లాడేటప్పుడు ఆమె యాస, ఉచ్ఛారణపై కొంతకా లంగా ఆన్‌లైన్‌లో విమర్శలు వస్తున్నా యి. ఈ విషయంపై స్పందించిన జావేద్ అక్తర్, తన 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "తమిళ నటి రష్మిక ఉచ్ఛారణతో సమస్య ఉన్నవారు, ప్రపంచంలోనే అత్యంత పురాతన భాష అయిన తమిళంలో కొన్ని వాక్యాలు పలికి చూపించాలి. ఈ నకిలీ, నిరాధారమైన భాషా ఆధిపత్యం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. భాషా వివక్షకు వ్యతిరేకంగా జావేద్ అక్తర్ చేసిన వ్యాఖ్యలను చాలామంది సమర్థించారు. అయితే, ఆయన రష్మికను 'తమిళ నటి' అని పేర్కొనడాన్ని నెటిజన్లు తప్పుబట్టారు. రష్మిక కర్ణాటకలోని కొడగు ప్రాంతానికి చెందిన కన్నడ నటి అని, ఆమె ప్రధానంగా తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో స్టార్‌డమ్ సంపాదించుకున్నారని గుర్తుచేశారు. అలాగే, ఆమె తెలుగు నటుడు విజయ్ దేవరకొండను వివాహం చేసుకున్నారని కూడా ప్రస్తావించారు. ఈ విమర్శల తర్వాత జావేద్ అక్తర్, "నా తప్పును సరిదిద్దుకుంటున్నాను" అని మరో పోస్ట్‌లో అంగీకరించారు. ఈ ఘటనతో దక్షిణాది వారందరినీ 'తమిళులు'గా చూసే ధోరణిపై మరోసారి చర్చ మొదలైంది. ట్రోలింగ్‌పై రష్మిక స్పందన ఇటీవల తన భర్త విజయ్ దేవరకొండతో కలిసి 'కాఫీ విత్ కరణ్' సీజన్ 9 షోలో పాల్గొన్న రష్మిక, ఈ ట్రోలింగ్ గురించి మాట్లాడారు. తన కెరీర్ ప్రారంభం నుంచి నటన, భాష, యాస వంటి విషయాలపై విమర్శలు ఎదుర్కొంటున్నానని చెప్పారు. "నేను దక్షిణాదికి చెందినదాన్ని కాబట్టి నా యాస అలా ఉండటం సహజం. దానిని ఒక సమస్యగా చూడటం సరికాదు. ఇలాంటి విమర్శలకు భయపడి నన్ను నేను ఒకే భాషకు లేదా పరిశ్రమకు పరిమితం చేసుకోను" అని ఆమె స్పష్టం చేశారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com